బలగం TV
BALAGAM
నిజమే మా బలం.. ప్రజలే మా బలగం
BALAGAM TV DIGITAL NEWS PAPER | balagamtv100@gmail.com
హైదరాబాద్ మంగళవారం 30 జులై 2024 | www.balagamtv.com | పేజీలు 4

# విద్యుత్ వార్






- బీఆర్ఎస్ సభ్యులు కోరితేనే విద్యుత్ కొనుగోళ్లపై న్యాయ విచారణకు కమిషన్ వేశాం..
- వాళ్ల బాగోతాలు బయటపడతాయని సుప్రీం కి వెళ్లారు...
- సీఎం రేవంత్‌రెడ్డి
- జగదీష్ రెడ్డికి పలు హత్య కేసుల్లో సంబంధం ఉంది... దొంగ మద్యం తీసుకొచ్చి అమ్ముతూ దొరికిన కేసు ఇప్పటికీ మిర్యాలగూడ కోర్టులో ఉంది..
- అవసరం అనుకుంటే నల్గొండ ఎస్పీ నుంచి ఆధారాలు తెప్పించండి : మంత్రి కోమటిరెడ్డి
- మా నాయకుడు కేసీఆర్ హరిశ్చంద్రుడే.
- చంద్రబాబు సంచులు మోసి జైలుకు వెళ్లింది సీఎంయే.
- కోమటిరెడ్డి వన్నీ తప్పుడు మాటలు.. నిరూపించకపోతే మంత్రి సీఎం ఇద్దరు రాజీనామా చేస్తారా?
- మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

అసెంబ్లీలో సోమవారం బడ్జెట్ పద్దులపై చర్చ జరిగింది. సందర్భంగా విద్యుత్ అంశం అధికార– విపక్షాల మధ్య మాటల యుద్ధానికి దారితీసింది. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి, మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి మధ్య మాటల యుద్ధం జరిగింది.

చర్చను ప్రారంభించిన కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, గత ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని నిర్వీర్యం చేసిందని, రాష్ట్రాన్ని అప్పుల్లోకి నెట్టేసిందని విమర్శించారు. యాదాద్రి విద్యుత్ ప్రాజెక్టు నిర్మాణంలో ఎప్పుడో పక్కన పడేసిన పాత సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించారన్న రాజగోపాల్‌రెడ్డి, ఆ ప్రాజెక్టు నిత్యం ఏదోరీతిలో షట్‌డౌన్ అవుతుందని తెలిపారు. థర్మల్ పవర్ ప్రాజెక్ట్ నిర్మాణంలో ఇష్టారీతిన అంచనాలు పెంచి బీహెచ్ఈఎల్‌కు రూ, 20 వేలకోట్లు విలువైన పనులు నామినేటెడ్ పద్ధతిలో ఇచ్చారని ఆరోపించారు. విద్యుత్ రంగంపై న్యాయ విచారణ జరుగుతోందన్న ఆయన, బాధ్యులకు శిక్ష తప్పదని స్పష్టంచేశారు. కీలకమైన అంశంపై చర్చ జరుగుతుంటే ప్రతిపక్ష నేత కేసీఆర్ సభకు రాకపోవడం దురదృష్టకరమన్నారు.

ఇక ఛత్తీస్‌గఢ్ విద్యుత్ కోనుగోలు, యాదాద్రి పవర్‌ప్లాంట్‌పై న్యాయవిచారణ అంశంపై సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలో విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణంలో సివిల్ వర్క్స్ అన్నీ గులాబీ నేతల బినామీలకే ఇచ్చారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. వాళ్ల పార్టీవారికి ఇచ్చిన పనుల్లో వేల కోట్ల అవినీతి జరిగిందని ఆయన ఆరోపించారు. విద్యుత్ అంశంలో న్యాయవిచారణ కోరిందే బీఆర్ఎస్ సభ్యులని తెలిపారు. జగదీశ్వర్‌రెడ్డి చర్లపల్లి జైల్లో ఉన్నట్లు మాట్లాడుతున్నారని, కేసీఆర్‌ను సత్యహరిశ్చంద్రుడికి ప్రతిరూపంలో ఉన్నట్లు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. విచారణ కమిషన్ ముందు వాదనలు వినిపిస్తే బీఆర్ఎస్ సభ్యుల నిజాయతీ బయటకు వచ్చేదని వ్యాఖ్యానించారు. విద్యుత్ న్యాయవిచారణ కోరిందివాళ్లే, వద్దంటున్నది వాళ్లేనని మండిపడ్డారు.


విద్యుత్ కమిషన్ ఎదుట కేసీఆర్ ఎందుకు హాజరుకాలేదని సీఎం రేవంత్ ప్రశ్నించారు. విద్యుత్‌పై విచారణ కొనసాగించాలని సుప్రీం కోర్టు కూడా చెప్పిందని తెలిపారు. విచారణ కమిషన్‌కు కొత్త ఛైర్మెన్‌ను సాయంత్రం నియమిస్తామని స్పష్టం చేశారు. జైలుకు వెళ్లాల్సి వస్తుందనే కమిషన్‌కు వ్యతిరేకంగా కోర్టుకు వెళ్లారని , విద్యుత్ అంశంలో విచారణ వద్దని కోర్టును అడిగారని వ్యాఖ్యానించారు.బీఆర్ఎస్ పాలనలో కాలం చెల్లిన సబ్ క్రిటికల్ టెక్నాలజీతో భద్రాద్రి పవర్ ప్లాంట్ నిర్మించారని సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. అప్పటికే ఆ టెక్నాలజీని నిషేధిస్తూ కేంద్ర ప్రభుత్వం చట్టం తీసుకువచ్చిందని గుర్తుచేశారు. అప్పటి బీఆర్ఎస్ నేతలు కమీషన్లకు ఆశపడి ఇండియా బుల్స్ అనే గుజరాత్ కంపెనీతో కూడబలుక్కుని, బీహెచ్ఈఎల్ నుంచి నామినేషన్ బేసిస్ మీద సబ్ క్రిటికల్ టెక్నాలజీ మెషీన్లు కొనుగోలు చేశారని పేర్కొన్నారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం భద్రాద్రి పవర్‌ప్లాంట్‌ను రెండేళ్లలో పూర్తి చేస్తామని ఒప్పందం చేసుకున్నారని... ప్రాజెక్టుకు ఏడేళ్లు పట్టిందని పేర్కొన్నారు. యాదాద్రి పవర్ ప్రాజెక్టు 2021లోపు పూర్తి చేస్తామని ఒప్పందం చేసుకున్నారని, ఇప్పటికీ పూర్తి కాలేదని మండిపడ్డారు. యాదాద్రి పవర్ ప్లాంట్ పూర్తికి మరో రెండేళ్లు పడుతుందని వెల్లడించారు. యాదాద్రి, భద్రాద్రి పవర్ ప్రాజెక్టుల్లో అవినీతిని తేల్చడానికే విచారణ కమిషన్ వేశామని సీఎం రేవంత్ పేర్కొన్నారు. మంత్రి పదవులు ఇస్తే చంద్రబాబు, రాజశేఖర్‌రెడ్డికి ఊడిగం చేసింది మీరు కాదా? అని సీఎం వ్యాఖ్యానించారు. తెలుగుదేశంలో ఉండికూడా తెలంగాణకు జరిగిన అన్యాయం గురించి సభలో మాట్లాడానని తెలిపారు. తనను జైలుకు పంపించినా భయపడలేదని, నిలబడి కొట్లాడానన్నారు. వాళ్లు అబద్ధాలు మానకపోతే, తాను నిజాలు చెప్పడం మాననని సీఎం తెలిపారు.

అధికారపక్షం చేసిన ఆరోపణల్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ఖండించారు. విద్యుత్ మీటర్లపై ముఖ్యమంత్రి, సభను తప్పుదోవ పట్టించేలా మాట్లాడారని మండిపడ్డారు. పదేళ్లలో విద్యుత్ రంగంలో కేసీఆర్ ఏమీ చేయలేదన్నట్లు మాట్లాడుతున్నారని, అధికారంలోకి వచ్చిన 8 నెలల్లో కాంగ్రెస్ సర్కార్ ఏం చేసిందని మిగితా 3వ పేజీలో

## రూ.185 లక్షల కోట్లకు చేరనున్న కేంద్ర ప్రభుత్వం అప్పు

- దేశ జీడీపీలో 56.8 శాతం అప్పులే



**బలగం టీవి, న్యూఢిల్లీ బ్యూరో**

కేంద్ర ప్రభుత్వం అప్పులు రూ.185.27 లక్షల కోట్లకు చేరుతుందని కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. సోమవారం లోక్‌సభలో ఒక ఎంపి అడిగిన ప్రశ్నకు కేంద్ర మంతి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 2024–25లో కేంద్ర ప్రభుత్వం అప్పులు రూ.185.27 లక్షల కోట్లకు చేరుతుందని, ఇది దేశ జిడిపిలో 56.8 శాతమని తెలిపారు.

## దేశంలో భయానక వాతావరణం

- కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ



**బలగం టీవి, న్యూఢిల్లీ బ్యూరో**

బీజేపీ ప్రభుత్వంపై ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. దేశంలో భయానక వాతావరణం నెలకొందని, బీజేపీ చక్రవ్యూహాన్ని ప్రతిపక్ష ఇండియా కూటమి విచ్ఛిన్నం చేస్తుందని అన్నారు. రాజకీయ, వ్యాపార గుత్తాధిపత్యం లక్ష్యంగా బడ్జెట్‌ను రూపొందించారని ఆరోపించారు. దేశంలో బీజేపీ చక్రవ్యూహం' ద్వారా భయం వ్యాపిస్తోందని, అందులో రైతులు, కార్మికులతో సహా ఆ పార్టీ ఎంపీలు చిక్కుకున్నారని వ్యాఖ్యానించారు. 2024–25 కేంద్ర బడ్జెట్‌పై సోమవారం లోక్‌సభలో జరిగిన చర్చలో పాల్గొన్న రాహుల్ గాంధీ మాట్లాడుతూ వేలాది ఏళ్ల క్రితం హరియాణాలోని కురుక్షేత్రలో అభిమన్యుడిని చక్రవ్యూహంలో చిక్కుకునేలా చేసి ఆరుగురు ప్రాణాలు తీశారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చక్రవ్యూహాన్ని నిర్మిస్తే కుల గణనను చేపట్టడం ద్వారా దాన్ని విపక్ష కూటమి విచ్ఛిన్నం చేస్తుందని చెప్పారు. 21వ శతాబ్దంలో కొత్త చక్రవ్యూహం తయారైందని... అది కూడా కమలం పువ్వు గుర్తులానే ఉంటుందన్నారు. ప్రధాని మోదీ తన ఛాతిపై ఆ చిహ్నాన్ని ధరిస్తారని తెలిపారు. అభిమన్యుడిని చక్రవ్యూహంలో ఏం చేశారో, దేశాన్ని అదే చేశారన్నారు. ఈ రోజు కూడా చక్రవ్యూహంలో ఆరుగురే ఉన్నారు.... చక్రవ్యూహంలో వేలాది మంది ఉంటారు. కానీ దాని మధ్యలో ఉన్న ఆరుగురు నియంత్రిస్తారు అని అన్నారు.

భారతదేశాన్ని బంధించిన 'చక్రవ్యూహం' మూడు శక్తులను కలిగి ఉందని రాహుల్ చెప్పారు. అవి గుత్తాధిపత్య పెట్టుబడి, ఆర్థిక శక్తి కేంద్రీకరణ, సీబీఐ, ఈడీ, ఐటీ వంటి సంస్థలని పేర్కొన్నారు. ఈ మూడు కలిసి 'చక్రవ్యూహం'లో ఉన్నాయని మిగితా 3వ పేజీలో

## ఫోన్‌ల రికవరీలో రాష్ట్రంలో రాజన్న సిరిసిల్ల మొదటి స్థానం

- సెల్ ఫోన్ పోయిందా... సీఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేయండి.
- ఎస్పీ అఖిల్ మహాజన్

వివరాలు 2వ పేజీలో

## నేడు రెండో విడత రైతు రుణమాఫీ

- లక్షన్నర రూపాయల లోపు రుణం తీసుకున్నవారికి మాఫీ
- లాంఛనంగా ప్రారంభించనున్న సీఎం రేవంత్‌రెడ్డి

వివరాలు 3వ పేజీలో

## భార్యను హత్య చేసి.. భర్త సూసైడ్..

- రాజన్న సిరిసిల్లలో దారుణం..
- ఉపాధి లేకపోవడంతో దంపతుల మధ్య గొడవలు

వివరాలు 2వ పేజీలో

## ప్రభుత్వ వెబ్‌సైట్లలో సమాచారాన్ని తొలగిస్తున్నారు

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

ప్రభుత్వ వెబ్‌సైట్లలో గత ప్రభుత్వ సమాచారాన్ని తొలగిస్తున్నారు.. సీఎస్ తక్షణమే జోక్యం చేసుకోవాలని. మాజీ మంత్రి, ఎమ్మెల్యే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ప్రభుత్వ వెబ్‌సైట్లు, సోషల్ మీడియా ఖాతాల్లో జరుగుతున్న డిజిటల్ విధ్వంసంపై తక్షణమే జోక్యం చేసుకుని వేగవంతంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని కోరారు. కేసీఆర్ హయాంలోని ముఖ్యమైన సమాచారం, వివరాలను తొలగించారని తెలిపారు. గత ప్రభుత్వ సమాచారం, వివరాలు రాష్ట్ర ప్రజల ఆస్తి, తెలంగాణ చరిత్రలో భాగమని వాటిని కాపాడాలన్నారు. భవిష్యత్ తరాల కోసం ఈ డిజిటల్ సంపదను పరిరక్షించాలని, దానికోసం తక్షణమే చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. తగిన చర్యలు తీసుకోకపోతే న్యాయ పరంగా ముందుకు వెళ్తామని సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా హెచ్చరించారు.

## వెనిజులా అధ్యక్షుడిగా మదురో విజయం

- 51.2 శాతం ఓట్లతో ఆధిక్యత
- అభినందించిన లాటిన్ అమెరికా దేశాల నేతలు



**బలగం టీవి, కారకస్**

వెనిజులా అధ్యక్ష ఎన్నికల్లో వామపక్షవాది నికోలస్ మదురో ముచ్చటగా మూడోసారి తిరుగులేని విజయం సాధించారు. జాతీయ ఎన్నికల సంఘం (సిఎన్ఇ) అధ్యక్షుడు ఎల్విస్ అమోరసా సోమవారం ఎన్నికల ఫలితాలను వెల్లడిస్తూ, మదురో 51.2 శాతం ఓట్లతో విజయం సాధించారని అధికారికంగా ప్రక టించారు. పచ్చి మితవాది, ప్రధాన ప్రతిపక్ష అభ్యర్థి అయిన ఎడ్మండ్ గొంజాలెజ్ 44 శాతం ఓట్లతో రెండో స్థానంలో నిలిచారు. మొత్తం 2.1 కోట్ల మంది అర్హులైన ఓటర్లకు గాను 1.1 కోట్ల మంది అంటే 59 శాతం మంది తమ ఓటు హక్కు వినియోగించు కున్నారు. చెల్లుబాటు అయిన ఓట్లలో లెఫ్ట్ పార్టీలతో కూడిన గ్రేట్ పేట్రియాటిక్ పోల్ కూటమి అభ్యర్థి మదురోకు 51,50,000 ఓట్లు రాగా, మితవాదశక్తులతో కూడిన ప్రతిపక్ష యూనిటీ డెమొక్రటిక్ ప్లాట్‌ఫామ్ అభ్యర్థి గొంజాలెజ్‌కు 44,45,978 ఓట్లు లభించాయి. అధ్యక్ష ఎన్నికల బరిలో నిలిచిన మిగతా ఎనిమిది మంది అభ్యర్థులు పెద్దగా పోటీ ఇవ్వకుండానే నిష్క్రమించారు. ఈ ఎన్నికల్లో ఓటమిని అంగీకరిస్తున్నామని ప్రతిపక్ష అభ్యర్థులు రూసో, జోస్ బ్రిటో ప్రకటించారు. ప్రధాన ప్రతిపక్ష అభ్యర్థి గొంజాలెజ్ మాత్రం ఫలితాలను అంగీకరించడం లేదన్నారు. పశ్చిమ దేశాలు, వాటి అధీనంలోని ప్రచార బాకాలు కూడా గొంజాలెజ్‌కు వత్తాసు పలికాయి. గొంజాలెజ్ మీడియాతో మాట్లాడుతూ, తనకు 70 శాతం, మదురోకు 30 శాతం ఓట్లు వచ్చాయని చెప్పుకున్నారు.

ఎన్నికల ఫలితాలు వెల్లడైన వెంటనే అధ్యక్ష భవనమైన మిరా ఫ్లోర్స్ ప్యాలెస్ వద్ద ప్రజలు పెద్దయెత్తున గుమికూడి విజయోత్సవ సంబరాలు మిగితా 3వ పేజీలో

## రేవంత్ అబద్దాలు మాట్లాడుతూ.. సభను పక్కదారి పట్టిస్తున్నారు

- సీఎంపై సభా హక్కుల ఉల్లంఘన తీర్మానం ఇస్తాం
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు



**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

పాలకపక్షం ఆత్మరక్షణలో పడ్డప్పుడల్లా.. సీఎం రేవంత్ రెడ్డి తప్పుడు, సత్య దూరమైన అంశాలను లేవనెత్తుతూ సభను పక్కదారి పట్టిస్తున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు.సభా నాయకుడు ఇతర సభ్యులకు ఆదర్శంగా ఉండాల్సింది పోయి సభలో అబద్దాలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. అసెంబ్లీ ప్రాంగణంలో హరీశ్‌రావు మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు.

గత సమావేశాల్లో మేడిగడ్డ దగ్గర కాళేశ్వరం ప్రాజెక్టు సాధ్యం కాదని రిటైర్డ్ ఇంజినీర్లు నివేదిక ఇచ్చినా కేసీఆర్ పట్టించుకోలేదని అబద్ధమాడారన్నారు. రిటైర్డ్ ఇంజినీర్ల వాదన వేరే లాగా ఉంటే సీఎం మరోలా చెప్పి సభను తప్పుదోవ పట్టించారన్నారు. నిన్నటి సమావేశంలో విద్యుత్ మీటర్లపై కూడా తప్పుడు పత్రంతో సీఎం సభను తప్పుదోవ పట్టించారు. తనకు కావాల్సిన వాక్యం చదివి మిగతా పదాలు వదిలేశారు. ఈ అంశంపై తాము ఇప్పటికే వాయిదా తీర్మానం ఇచ్చామని.. సీఎంపై సభా హక్కుల ఉల్లంఘన తీర్మానం కూడా ఇస్తామని తెలిపారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టేందుకు కేసీఆర్ ఒప్పుకోలేదంటే ఆ సందర్భంలో ఉదయ్ స్కీం ఒప్పందం చదివి వ్యవసాయ మీటర్లకు ఒప్పుకున్నట్టు భ్రమింపజేశారు అని హరీశ్‌రావు తెలిపారు.

పోతిరెడ్డిపాడుపై వైఎస్ హయాంలో తాము పదవుల కోసం పెదవులు మూసుకున్నాం అని రేవంత్ తమపై ఆరోపణలు చేశారన్నారు. పోతిరెడ్డిపాడుపై జీవో రాకముందే మేము వైఎస్ కేబినెట్ నుంచి వైదొలిగామని... తాము రాజీనామా చేయడానికి పోతిరెడ్డి పాడు సహా అనేక అంశాలు కారణమని.. పదవుల కోసం పెదవులు మూసుకున్నది రేవంత్ రెడ్డి. తానేదో తెలంగాణ ఛాంపియన్ అయినట్టు రేవంత్ మాట్లాడుతుంటే అందరూ నవ్వుకుంటున్నారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

ఎల్ఆర్ఎస్ గురించి రేవంత్ అప్పుడు ఏం మాట్లాడారు.. ఇప్పుడేం చేస్తున్నారు..? కోమటిరెడ్డి, భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎల్ఆర్ఎస్ ఫీజులు లేకుండా చేయాలని ఆనాడు డిమాండ్ చేశారు.. ఇప్పుడేం చేస్తున్నారు.. అన్నీ ద్వంద్వ ప్రమాణాలే. రేవంత్ ఇప్పటికే మూడు సార్లు అబద్ధపు అంశాలతో సభను తప్పుదోవ పట్టించారు. మీడియా కూడా రేవంత్ అబద్దాలను ఎండగట్టాలి. రుణమాఫీపై రేవంత్‌ది గోబెల్స్ ప్రచారం. రూ. 31 వేల కోట్లు రుణమాఫీకి అవుతుందని చెప్పి చివరకు రూ. 25 వేల కోట్లే బడ్జెట్‌లో పెట్టారని హరీశ్‌రావు గుర్తు చేశారు.

మేడిగడ్డ నుంచి వాటర్ లిఫ్టింగ్ వ్యవహారంలో రిటైర్డ్ ఇంజినీర్‌ల రిపోర్టులను తప్పుగా చదివారని ఆరోపించారు. మోటర్లకు మీటర్లు అంటూ లెటర్‌లైన్ మొత్తాన్ని తప్పించి చదివి అబద్ధాలు చెప్పారన్నారు. ఉదయ్ స్కీమ్‌తో రూ.30వేలకోట్లు వస్తుండే అని చెప్పే టైమ్‌లో సీఎం కలుగజేసుకొని ఆఫీసర్లు సంతకాలు పెట్టారని లెటర్ చదివారన్నారు. మందబలంతో శాసనసభను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. పోతిరెడ్డిపాడును దగ్గరుండి బొక్క పెట్టించారని అని రేవంత్ ఆరోపణ చేస్తున్నారని.. ఉమ్మడి రాష్ట్రంలో తాము రాజీనామా చేసిన తర్వాతనే పోతిరెడ్డిపాడుకు జీవో విడుదలైందన్నారు. పులిచింతల ప్రాజెక్టు, నక్సలైట్లతో చర్చలు తెలంగాణ ప్రయోజనాల కోసం ఆనాడు 2005లో మంత్రి పదవులను ఒదులుకున్నామన్నారు.

కోమటిరెడ్డి రాజగోపాల్ ఎల్ఆర్ఎస్ ఉచితంగానే చేయాలని గతంలో కోర్టులో కేస్ వేశారని గుర్తు చేశారు. ఎల్ఆర్ఎస్‌కు డబ్బులు వసూలు చేయాలని కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారన్నారు. ఇప్పుడేమో రూ.14వేలు ఉన్న ఎల్ఆర్ఎస్ ధరలను రూ.18వేలకు పెంచి వసూలు చేద్దాం అనుకుంటున్నారన్నారు. ఆనాడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం రాజీనామాకు సిద్ధపడితే రేవంత్ జిరాక్స్ పేపర్ కూడా స్పీకర్‌కు ఇవ్వలేదని విమర్శించారు. తెలంగాణకు వ్యతిరేకంగా రైఫిల్ పట్టుకుని బెదిరించిన వ్యక్తి.. రైఫిల్ రెడ్డి అయ్యాడన్నారు. ఒక్కనాడైన మిగితా 3వ పేజీలో

## స్టడీ సెంటర్ ఘటనపై దర్యాప్తు కమిటీ నియామకం

- కేంద్ర హోంశాఖ నిర్ణయం

**బలగం టీవి, న్యూఢిల్లీ బ్యూరో**

సెంట్రల్ ఢిల్లీలోని ఓల్డ్ రాజేంద్రనగర్ ఐఏఎస్ స్టడీ సెంటర్‌లో వరదనీరు పోటెత్తి ముగ్గురు విద్యార్థులు మృతి చెందిన ఘటనపై కేంద్రం సోమవారం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఘటనపై సమగ్ర విచారణకు ఒక కమిటీని కేంద్ర హోం శాఖ నియమించింది. ఘటనకు దారితీసిన కారణాలు, బాధ్యులను గుర్తించడం, చర్యలు సూచించడం, పాలసీ మార్పులను సిఫారసు చేయడం వంటి బాధ్యతలను కమిటీకి అప్పగించినట్టు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఎంహెచ్ఏ ప్రతినిధి తెలిపారు.కంద్ర కమిటీలో అడిషనల్ సెక్రటరీ ఎంఓయూహెచ్ఏ, ప్రిన్సిపల్ సెక్రటరీ (హోమ్), ఢిల్లీ గవర్నమెంట్, స్పెషల్ సీపీ, ఢిల్లీ పోలీస్, ఫైర్ అడ్వయిజర్, జేఎస్, ఎంహెచ్ఓ కన్వీనర్‌గా ఉంటారు. 30 రోజుల్లోగా కమిటీ నివేదిక అందిస్తుందని హోం మంత్రిత్వ శాఖ తెలిపింది.

దీనికి ముందు కేంద్ర హోం మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజ్యసభలో ఈ అంశంపై మాట్లాడుతూ, ఐఏఎస్ విద్యార్థుల దుర్మరణానికి నిర్లక్ష్యమే కారణమని అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా బాధ్యులను గుర్తించాలని, ఇందులో రాజకీయాలకు తావీయరాదని అన్నారు. నిర్లక్ష్యం జరిగినప్పుడు దీనికి ఎవరో ఒకరు బాధ్యత వహించాలని, అందువల్ల పరిష్కారం కనుగొనవచ్చునని చెప్పారు. కాగా, ఢిల్లీ ఘటనకు సంబంధించిన సోమవారంనాడు ఐదుగురు నిందితులను అరెస్టు చేయగా, కోర్టు వారిని 14 రోజుల జ్యుడిషియల్ కస్టడీకి పంపింది.

## కేజ్రీవాల్‌పై సీబీఐ తుది చార్జిషీట్



**బలగం టీవి, న్యూఢిల్లీ బ్యూరో**

ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో సీబీఐ అధికారులు సీఎం కేజ్రీవాల్, మరో ఐదుగురు వ్యక్తులపై తుది చార్జిషీట్ దాఖలు చేశారు. రౌస్ అవెన్యూ కోర్టులో సోమవారం ఈ మేరకు అభియోగపత్రాలను సమర్పించారు. ఇదివరకే ప్రధాన చార్జిషీట్, నాలుగు అనుబంధఅభియోగపత్రాలను దాఖలు చేయగా.. తాజాగా సమర్పించిన తుది చార్జిషీట్‌లో ఈ కుంభకోణంలో కేజ్రీవాల్ పాత్రను గురించి వివరించారు. ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఢిల్లీలోని తన లిక్కర్ వ్యాపారాలకు అండగా ఉండాలని కోరుతూ 2021 మార్చి 16న సీఎం కేజ్రీవాల్‌ను కలిసినట్లు పేర్కొన్నారు. అందుకు అనుగుణంగా లిక్కర్ పాలసీ ఉండేలా చూడాలని కోరారని, దానికి కేజ్రీవాల్ స్పందిస్తూ.. ఇప్పటికే తెలంగాణ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, మరికొందరు అదే పనిలో ఉన్నారని, కవితను కలవాలని సూచించినట్లు చార్జిషీట్ స్పష్టం చేసింది. అందుకు ప్రతిఫలంగా ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప)కు ఫండ్ ఇవ్వాలని కేజ్రీవాల్ కోరినట్లు వివరించింది. ఈ క్రమంలో మద్యం ఉత్పత్తి దారులు, హోల్‌సేలర్లు, రిటైలర్లు ఓ సిండికేట్‌గా ఏర్పడి.. మధ్యవర్తులు, హవాలా ఆపరేటర్ ద్వారా రూ.90 కోట్ల నుంచి రూ.100 కోట్ల మిగితా 3వ పేజీలో

## నేడు రెండో విడుత రుణమాఫీ..

- రైతులు, ప్రజా ప్రతినిధులు తరలిరావాలి
- మాఫీ కానున్న రూ.1.50 లక్షలు
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

బలగం టీవి, రాజన్న సిరిసిల్ల:



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు రుణమాఫీ రెండో విడుత నిధులను రాష్ట్ర ప్రభుత్వం మంగళ వారం(నేడు) ఉదయం 11 గంటలకు విడుదల చేయనుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం జిల్లా సమీకృత కార్యాల యాల సముదా యంలోని సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రజా ప్రతినిధుల, రైతుల, అధికారుల సమక్షంలో రెండో విడుత రుణమాఫీ రూ. 1.50 లక్షల కార్యక్రమం నిర్వహించనున్నామని పేర్కొన్నారు.ఈ రుణమాఫీ కార్యక్రమంలో జిల్లాలోని రైతులు, ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు వ్యవసాయ శాఖ సిబ్బంది, సహకార శాఖ సిబ్బంది, బ్యాంక్ సిబ్బంది పాల్గొంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో రుణమాఫీ లబ్ధిదారులైన రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.

## ఫోన్‌ల రికవరీలో రాష్ట్రంలో రాజన్న సిరిసిల్ల మొదటి స్థానం

- సెల్ ఫోన్ పోయిందా...
  సీఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేయండి.
- ఎస్పీ అఖిల్ మహాజన్

బలగం టీవి, రాజన్న సిరిసిల్ల :

రాజన్న సిరిసిల్ల జిల్లాలో సీఈఐఆర్ పోర్టల్ ద్వారా 1200 ఫోన్లు గుర్తించి సుమారు కోటి రూపాయల విలువగల 1019 ఫోన్లు సంబంధిత బాధితులకు అందించి రాష్టం లోనే 84 శాతం శాతంతో రాజన్న సిరిసిల్ల జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు.సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గత కొన్ని రోజుల నుంచి పడిపోయిన, దొంగలించబడిన 78 ఫోన్లను రికవరీ చేసి సంబంధిత బాధితులకు ఎస్పీ అఖిల్ మహాజన్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్మాట్లాడుతూ సెల్‌ఫోన్ పోయిందా.. అయితే టెన్షన్ పడవద్దని.. వెంటనే సీఈఐఆర్ లాగిన్ అయి వివరాలు నమోదు చేసుకుంటే తొందర్లోనే ఫోన్ ఎక్కడుందో కనిపెట్టొచ్చని అన్నారు. రాష్ట్రంలో కమిషనరేట్స్ కాకుండా మిగితా మిగిలిన జిల్లాలతో పోల్చుకుంటే మన జిల్లాలో 1000కి పైగా ఫోన్లు రికవరీ చేసి బాధితులకు అప్పగించడం జరిగిందని అన్నారు.మీ బంధువులలో, మీ గ్రామాలలో మీ స్నేహితులలో ఎవరిదైనా ఫోన్ దొంగతనం జరిగిన, ఎక్కడైనా పడిపోయిన వెంటనే పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేయాలి అనే విషయం పై వారందరికీ అవగాహన కల్పించాలని అన్నారు. సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా జిల్లాలో



పోయిన మొబైల్ ఫోన్స్ 84 శాతం రికవరీ చేసి బాధితులకు అప్పగించడం లో కృషి చేసిన ఐటి కోర్ ఎస్ఐ కిరణ్ కుమార్ ,కానిస్టేబుల్ రాజాతిరుమలేష్ లను ఎస్పీ అఖిల్ మహాజన్ అభినందించి రివార్డు లను అందజేశారు.

## జ్ఞానపీఠ అవార్డు పొందిన మహాకవి సినారే



- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య..

బలగం టీవి, సిరిసిల్ల

జ్ఞానపీఠ అవార్డు పొందిన మహాకవి సినారే అని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య అన్నారు. సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్ లో డాక్టర్ సినారె జయంతి వేడుకలను బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య మాట్లాడుతూ సినారె సిరిసిల్ల జిల్లా వాసి కావడం అదృష్టమన్నారు.తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన గొప్ప కవి సినారె అని,సినారెను తెలుగుజాతి తరతరాలు గుర్తుంచుకుంటుందని అన్నారు.సాహితీలోకంలో సినారెది ప్రత్యేక స్థానంసినారె అని 'జ్ఞానపీఠ్ అవార్డు' అందుకొని,తెలుగు భాషకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చారని అన్నారు.

రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్ ,బీ ఆర్ ఎస్ సిరిసిల్ల శాఖ అధ్యక్షుడు జిందం చక్రపాణి, తంగళ్ళపల్లి శాఖ అధ్యక్షులు గజబింకార్ రాజన్న గారు, సెస్ డైరెక్టర్ దార్నం లక్ష్మీనారాయణ, కోనరావుపేట సింగిల్ విండో చైర్మన్ బండ నర్సయ్య,నాయకులు న్యాలకొండ రాఘవ రెడ్డి, జిల్లా కార్మిక విభాగం అధ్యక్షుడు వెంగళ శ్రీనివాస్ , చంద్రయ్య గౌడ్ , పోరండ్ల రమేష్ , సిరిగిరి మురళి , సాయిద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ యూనివర్సిటీలకు వీసీలను నియమించాలి

- టీచింగ్ మరియు నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలి
- ఓయూ జేఏసీ చైర్మెన్ కొత్తపల్లి తిరుపతి

బలగం టీవి, సిరిసిల్ల



తెలంగాణ రాష్ట్రం లోని అన్ని ప్రభుత్వ యూనివర్సిటీ లకు వీసీలను నియమించి, టీచింగ్ మరియు నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి అన్నారు. సోమవారం రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ యూనివర్సిటీలకు వీసిల నియమించాలని హైదరాబాద్‌లో వైద్య విద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఓయూ జేఏసీ చైర్మెన్ కొత్తపల్లి తిరుపతి మాట్లాడుతూ యూనివర్సిటీలలో ఇన్‌చార్జి ఐఏఎస్ ల పాలన వలన అకడమిక్, పరిశోధన పరమైన అభివృద్ధి కుంటుపడుతుందని అదేవిధంగా పాలనాపరమైన ఇబ్బందులు తలెత్తుతున్నాయని అన్నారు. ఐఏఎస్ లు అందుబాటులో ఉండకపోవడం వల్ల విద్యార్థుల సమస్యలను పరిష్కారించే వారు కరువయ్యారుని అందువలన తెలంగాణ రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ యూనివర్సిటీ లకు వైస్ ఛాన్సులర్ లను నియమిచాలని అన్నారు . యూనివర్సిటీ లకు నియమించే వైస్ ఛాన్సులర్ లను ఎటువంటి రాజకీయ జోక్యం, అవినీతి కి ఆస్కారం లేని మంచి అకడమిక్ మరియ పరిశోధన రంగాలలో అనుభవం కలిగిన ప్రొఫెసర్లను మాత్రమే నియమించాలని అన్నారు. అటువంటి వారు మాత్రమే విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని,అదే సమయంలో యూనివర్సిటీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోతారని అన్నారు. అదేవిధంగా యూనివర్సిటీ లో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు, ఎస్సి ఎస్టీల బ్యాక్ లాగ్ ఉద్యోగాలను భర్తీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పులిగంటి సురేష్, పులిగంటి వేణు కాంగ్రెస్ నాయకులు, శివశంకర్, రాజు, రవి, శ్రీనివాస్, కుమార్, చందు, బాలు, వేణు, సూరి, అజయ్, ప్రశాంత్, మహేష్, సంతోష్, ప్రవీణ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.






## కాంగ్రెస్ జిల్లా లీగల్ సెల్ నియామకం..

బలగం టీవీ , సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల జిల్లా లీగల్ సెల్ కమిటీ నియమిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ చైర్మెన్ పొన్నం అశోక్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేసారు. వైస్ చైర్మెన్ లుగా కొండాపురం వెంకట్ రెడ్డి, వంగాల పర్శరాములు లను,కన్వీనర్‌లుగా భాను ప్రకాష్, వేణుగోపాల్ లను,జాయింట్ కన్వీనర్లు గా శేఖర్ శ్రీనివాస్ వివేక్ లను , స్పోక్ పర్సన్స్ గా భగవాన్ మరియు కరుణాకర్ లను నియమిస్తూ, నియామక పత్రాన్ని రాష్ట్ర కన్వీనర్ బుర్ర రవితేజ గౌడ్ జిల్లా చైర్మెన్ ఇరుకుల్ల అశ్విన్ చంద్రకు అందజేశారు. ఇందుకు సహకరించిన జిల్లా, రాష్ట్ర నాయక త్వానికి కాంగ్రెస్ లీగల్ సెల్ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

## మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా లింగంపల్లి మధూకర్

బలగం టీవి, సిరిసిల్ల



తెలంగాణ మాదిగ ఐక్య కార్యాచరణ కమిటీ రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా సిరిసిల్ల పట్టణ పరిధిలోని పెద్దబోనాలకు చెందిన లింగంపల్లి మధూకర్ ను తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ మాజీ చైర్మెన్, మాదిగ జేఏసి వ్యవస్థాపకుడు డాక్టర్ పిడమర్తి రవి ప్రకటించారు. విద్యార్థినాయకునిగా,తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారునిగా,రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమకారునిగా, బహుజన రాజకీయ పోరాటాల్లో భాగస్వామిగా ఉన్న మధూకర్ ను, భవిష్యత్తులో మాదిగ జేఎసిలో క్రియాశీలకంగా ఉండాలని ప్రధానకార్యదర్శిగా పిడమర్తి రవి ప్రకటించారని తెలిపారు.తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ముందుకు సాగుతానని,ప్రజాస్వామ్య బద్ధంగా హక్కుల సాధనకు జరిగే పోరాటంలో భాగస్వామ్యం అవుతానని, ప్రధాన కార్యదర్శిగా నియమించిన డాక్టర్ పిడమర్తి రవికి లింగంపల్లి మధూకర్ ధన్యవాదాలు తెలిపారు.



## గంజాయి కేసులో ఇద్దరు అరెస్ట్...

- 105 గ్రాముల గంజాయి,
  రెండు మొబైల్స్ స్వాధీనం...
- సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి..

బలగం టీవి, సిరిసిల్ల

గంజాయి కేసులో ఇద్దరిని అరెస్టు చేసి, వారి వద్ద నుండి 105 గ్రాముల గంజాయి, రెండు మొబైల్స్ స్వాధీనం చేసుకుని, రిమాండ్‌కు తరలించినట్టు సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి తెలిపారు. సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ మొగిలి మాట్లాడుతూ ఇల్లంతకుంట మండలం పొత్తూరు గ్రామానికి చెందిన శివ కుమార్ గ్రామంలోని బేకరీ నిర్వహిస్తూన్నాడు. శివ కుమార్ గత కొద్ది రోజులుగా సిగరెట్లు త్రాగడానికి అలవాటు పడి, మెల్లమెల్లగా గంజాయి సిగరెట్లు తాగడానికి అలవాటు పడ్డాడు. బేకరిలో కేకులు తీసుకరవడానికి గన్నేరువరం వెళ్ళినప్పుడు అక్కడ బుర్ర ప్రణయ్‌తో పరిచయం ఏర్పడి,ఇద్దరు కలసి అప్పుడపుడు కరీంనగర్ లో గుర్తు తెలియని వ్యక్తి వద్ద గంజాయి కొనుక్కొని వచ్చి సిగరెట్ లలో పెట్టుకొని తాగేవాళ్లు. శివ కుమార్ కి బేకరీ ద్వారా వచ్చే డబ్బులు జల్సాలకు సరిపడక గంజాయి తీసుకవచ్చి ఎక్కువ ధరకు అలవాటు ఉన్న వాళ్లకు అమ్మలని అనుకోని, ప్రణయ్ కి చెప్పగా ఇద్దరు కలసి గంజాయి తీసుకురాసాగారు. ఇల్లంతకుంట మండలం వంతడుపుల రోడ్డు వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహించి వారిని అదుపులోకి తీసుకొని వారి వద్ద 105 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకొని రిమాండ్ కి తరలించారు. ఈ సమావేశంలో ఎస్సై శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## రాజన్నను దర్శించుకున్న టీఎన్జీవో నాయకులు

బలగం టీవి, వేములవాడ

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని రాజన్న జిల్లా టీఎన్జీవో జిల్లా ప్రధాన కార్యదర్శి గాజుల సుదర్శన్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వదించారు. ఆలయ ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడు సిరిగిరి శ్రీరాములు గాజుల సుదర్శన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి రియాజ్ , కార్యవర్గ సభ్యులు ఎడ్ల శివ ,చెక్కిళ్ళ అశోక్ ఉన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..

బలగం టీవి, సిరిసిల్ల

సిరిసిల్ల పట్టణంలోని 17 వ వార్డులో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను స్థానిక వార్డు కౌన్సిలర్ గుండ్లపెల్లి నీరజ పూర్ణచందర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ గుండ్లపెల్లి నీరజ పూర్ణచందర్ మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడి చికిత్స తీసుకుంటున్న నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేయడం చాలా సంతోషకరమని అన్నారు . బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే కేటీఆర్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లకుకృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గుండ్లపెల్లి పూర్ణచందర్ , బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు సుంకపాక మనోజ్ కుమార్, వార్డు సభ్యులు గడ్డం సుధాకర్ , కొమాకుల ఆంజనేయులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లుల సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించండి..



బలగం టీవి , సిరిసిల్ల

సర్పంచుల పెండింగ్ బిల్లుల సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్‌ను హైదరాబాదులో రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ సర్పంచులు కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల ఫోరం మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు మాట్లాడుతూ గ్రామాలలో ప్రజా అభివృద్ధి కోసం చేసిన పనులకు సంబంధించిన బిల్లులను కావాలని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయడం లేదన్నారు. దీనివల్ల తాము పెట్టుబడి పెట్టిన రూపాయలు రాక, ఆర్థికంగా చాలా ఇబ్బందులకు గురి అవుతున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే బిల్లులు చెల్లించే విధంగా అసెంబ్లీలో ప్రస్తావించాలని కోరామని తెలిపారు.

## భార్యను హత్య చేసి.. భర్త సూసైడ్..

- రాజన్న సిరిసిల్లలో దారుణం..
- ఉపాధి లేకపోవడంతో దంపతుల మధ్య గొడవలు

బలగం టీవీ , సిరిసిల్ల :

భర్త అనారోగ్య పాలవ్వడం ,ఆరు నెలల నుండి ఉపాధి లేకపోవడంతో అన్యోన్యంగా ఉండే ఓ దాంపత్య జీవితం లో కుటుంబ కలహాలు మొదలయ్యాయి. ఈ క్రమంలో ఆ భర్త క్షణికావేశంలో భార్యను హత్య చేసి, తాను ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సిరిసిల్ల పట్టణం శాంతినగర్‌కు చెందిన దూస రాజేశం(54),లక్ష్మి (50) భార్యాభర్తలు వీరికి ఇద్దరు కొడుకులు, ఓ కుమార్తె ఉన్నారు. పెద్ద కుమారుడు వేణు,కుమార్తెకు మౌనికకు వివాహం కాగా, చిన్న కుమారుడు వెంకటేష్ బీటెక్ చదువుతున్నాడు. రాజేశంకు రెండు కిడ్నీలు చెడిపోవ డంతో డయాలసిస్ చేయించుకుంటున్నాడు. దానికి తోడు గత ఆరు నెలల నుండి ఉపాధి లేకపోవడంతో తరచూ గొడవలు జరుగుతుండేవి. ఆదివారం భార్యాభర్తల మధ్య గొడవ జరుగుతుండగా క్షణిక ఆవేశానికి లోనైన భర్త రాజేశం, భార్య లక్ష్మిని బలమైన ఆయుధంతో ముఖంపై కొట్టి హత్య చేసి, అనంతరం ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసు కున్నాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## మేడిపల్లి బీఆర్ఎస్ పార్టీకి షాక్

### కాంగ్రెస్ పార్టీలో చేరిన సింగిల్ విండో చైర్మెన్,తాజా మాజీ సర్పంచ్ లు

బలగం టీవి,మేడిపల్లి:

మేడిపల్లి,బీమారం మండలల బీఆర్ఎస్ పార్టీకి షాక్ తగిలింది..బీమారం సింగిల్ విండో చైర్మెన్ కానుగంటి శ్రీనివాస్, మేడిపల్లి మండలం వల్లంపల్లి తాజా మాజీ సర్పంచ్ వెల్మ సమత-నవీన్ రెడ్డి, కాచారం మాజీ సర్పంచ్ కొప్పెర జలందర్ రెడ్డిలు వారి అనుచరులతో సోమవారం ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ప్రభుత్వ విప్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు..

# విద్యుత్ వార్

(మొదటి పేజీ తరువాయి)

నిలదీశారు. ప్రభుత్వ రంగ సంస్థల మధ్య జరిగిన ఒప్పందాన్ని ఓ బూచిలా చూపే యత్నం చేస్తున్నారని జగదీశ్‌రెడ్డి ధ్వజమెత్తారు.

అయితే బీఆర్ఎస్ సభ్యుల కోరిక మేరకే న్యాయ విచారణకి ఆదేశించినట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. జైలుకు వెళ్లాల్సి వస్తుందనే కమిషన్‌కు వ్యతిరేకంగా మాజీ సీఎం కేసీఆర్, కోర్టుకు వెళ్లారని విమర్శించారు. అవినీతి బయటకు వస్తుందనే అడ్డుకుంటున్నారని మండిపడ్డారు.

**జగదీశ్ రెడ్డి హత్య కేసుల్లో నిందితుడు : సీఎం రేవంత్, మంత్రి వెంకట్‌రెడ్డి.... నిరూపిస్తే రాజీనామా చేస్తా : జగదీశ్‌రెడ్డి**

జగదీశ్ రెడ్డి హత్య కేసుల్లో నిందితుడు అని రేవంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగా జగదీశ్ రెడ్డి సీఎం, మంత్రి వ్యాఖ్యలను ఖండించారు. తాను హత్య కేసుల్లో నిందితుడినని నిరూపిస్తే ఇదే సభలో ముక్కు నేలకు రాసి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, రాజకీయాల నుంచి తప్పుకుంటానని స్పష్టం చేశారు. "రేవంత్ రెడ్డి ఎందుకు జైలు జీవితం గుర్తు చేసుకుంటున్నాడో.. మళ్లీ అక్కడికే వెళ్లాలని అనుకుంటున్నాడు. నాకు కూడా చంచల్‌గూడ జైలు జీవితం గుర్తుంది. తెలంగాణ ఉద్యమం కోసం జైలుకు పోయాం. ఆయనకు చర్లపల్లినే గుర్తు ఉంటది మళ్లీ యాది చేసుకుంటున్నాడు. సీఎం రేవంత్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తనపై ఆరోపణల చేసిన ప్రతి అక్షరం రికార్డుల నుంచి తొలగించాలి" అని జగదీశ్ రెడ్డి డిమాండ్ చేశారు.

నేను చాలెంజ్ వేస్తున్నా.. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడిన దాంట్లో ఒక్కటి నిరూపించినా.. అందులో ఒక్కటి రికార్డు చూయించినా నేను ఈ సభలో ముక్కు నేలకు రాసి రాజీనామా చేసి పోతా.. రాజకీయాల్లో నుంచి వెళ్లిపోతా..! తప్పని నిరూపించకపోతే కోమటిరెడ్డి, రేవంత్ రెడ్డి ముక్కు నేలకు రాయాలి.. పదవులకు రాజీనామా చేయాలి. తాను తన చాలెంజ్‌కు సిద్ధంగా ఉన్నానని జగదీశ్ రెడ్డి స్పష్టం చేశారు.

నేను ఎక్కడా తప్పు మాట్లాడలేదు. ఉపేక్షించం అని శాసనసభ వ్యవహారాల మంత్రి భయపెట్టిస్తున్నారు. ఒకటి కాదు మూడు హత్య కేసులు పెట్టారు తనపై అని జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మూడింటిలో కోర్టు నిర్దోషిగా తేల్చింది. తెలంగాణ ఉద్యమం కేసులు తప్ప.. వేరే కేసులు లేనే లేవు. పెట్రోల్ బంక్ దొంగతనం కేసు, మిర్యాలగూడ కేసు మీద హౌస్ కమిటీ వేయండి.. ఒక్క కేసు నా మీద ఉన్న ముక్కు నేలకు రాసి రాజీనామా చేస్తాను.

రేవంత్ రెడ్డి ఇక్కడ సభలో మాట్లాడుతున్నప్పుడు నేను మీ తుపాకి గుండ్లకు బలైన అమరవీరుల కొరకు తిరుగుతున్నా.. కానీ రేవంత్ రెడ్డి సంచులు మోసి జైలుకు పోయినప్పుడు నేను ఇక్కడే ఈ సభలో ఉన్నానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి స్పష్టం చేశారు. వాస్తవానికి విద్యుత్ పద్దులపై డిప్యూటీ సీఎం ఇవ్వాల్సిన సమాధానం సీఎం రేవంత్ ఇచ్చారు. సీఎం 20 నిమిషాలు మాట్లాడారు. నన్ను ఒక్క నిమిషంలో పూర్తి చేయాలంటే ఎలా..? డెమోక్రటిక్‌గా ఎంత సేపైనా మాట్లాడొచ్చు అంటున్నారు. తమరు దయచేసి అవకాశం ఇవ్వండి.. 10 నిమిషాలు ఇస్తే కంప్లీట్ చేయగలుగుతా 20 నిమిషాలు ఆరోపణలు చేస్తే 10 నిమిషాలైనా సమాధానం చెప్పాలి కదా..? అని జగదీశ్ రెడ్డి ప్రశ్నించారు.

విద్యుత్ పద్దుల సందర్భంగా సీఎం చాలా విషయాలు ప్రస్తావించారు. కమిషన్, కోర్టు విషయం ప్రస్తావించింది వారే.. వారు మాట్లాడితే తప్పు లేదు కానీ.. మేం మాట్లాడితే తప్పు అంటున్నారు. కిషన్ రెడ్డి పేరు నేను ప్రస్తావించలేదు.. రాగోపాల్ రెడ్డి ప్రస్తావించారు. ఒక్క అక్షరం కూడా తప్పు మాట్లాడలేదు.. వారే సభను తప్పుదోవ పట్టించారు. వారు మాట్లాడిన దాని మీదనే మాట్లాడాను. నేను ఈ సభలో మాట్లాడుతున్నప్పుడు నేను ఎక్కడున్నారు అని రేవంత్ అడిగారు. నిజమే.. మీరు సభలో మాట్లాడుతున్నప్పుడు మీ తుపాకీ గుండ్లకు బలైన అమరవీరుల కొరకు తిరుగుతూ అక్కడున్నా.. మీరు సంచులు మోసి జైలుకు పోయినప్పుడు నేను ఇక్కడే ఉన్నానన్న విషయాన్ని గుర్తు చేస్తున్నా అని జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు.

రాష్ట్రంలోని అన్ని రంగాలకు అద్భుతంగా విద్యుత్ ఇస్తున్నామని డిప్యూటీ సీఎం మాట్లాడుతున్నారు.. వారు అద్భుతంగా ఇస్తుంటే తాము అబద్దాలు మాట్లాడుతున్నట్లు వారు చెబుతున్నారు.. కానీ విద్యుత్ కోతలపై హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేస్తే.. కేసులు పెట్టి జైలుకు పంపించే గొప్ప ప్రభుత్వం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని జగదీశ్ రెడ్డి మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యుత్ సరఫరా ఆగిపోతే.. పది నిమిషాలు రాకపోతే స్వయంగా నాకే ఫోన్లు వచ్చేవి. ఈ క్రమంలో సాయం లభిస్తుందని మేము హెల్ప్ లైన్ పెడితే.. ఆ హెల్ప్ లైన్ వాళ్ల మీద కేసులు పెట్టడానికి ఉపయోగపడుతుందని మేము అనుకోలేదు. చివరికి జర్నలిస్టుల మీద కేసులు పెడుతున్నారు.. ఎక్కడైనా పోస్ట్ పెడితే ఆ ప్రాంతంలో విద్యుత్ సరి చేస్తారు కానీ, ఆ లైన్‌మెన్ ఇంటికి పోయి మీరు పెట్టిన పోస్ట్ తీసేయాలి లేకుంటే కరెంట్ కట్ చేస్తామని బెదిరిస్తున్నారు అని జగదీశ్ రెడ్డి తెలిపారు. చివరకు గాంధీ భవన్‌లో కూడా కరెంట్ పోయింది. కరెంట్ పోయిందని మాట్లాడడం నేరమైతే.. కరెంట్ కోతలపై ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కరెంట్ అధికారులతో ఫోన్లో మాట్లాడారు.. వారిపై కోపం చేశారు. మరి ఆయన మీద కేసు పెడుతారా..? ఇదేనా ప్రభుత్వం నడిపే విధానం..? మెదక్ జిల్లాలో కరెంట్ కోసం ధర్నాలు చేస్తే హరీశ్‌రావు చేయించిండు అంటరు. మేం చెప్తే అధికారులు వింటారా..? ఎంజీఎం, భువనగిరి ఆస్పత్రుల్లో కరెంట్ పోతే సెల్ ఫోన్ల లైట్ మధ్య వైద్యం చేస్తున్నారని నేషనల్ మీడియాలో కథనాలు వచ్చాయి. కరెంట్ పోకున్నా వారు వార్తలు రాస్తున్నారా..? అని జగదీశ్ రెడ్డి నిలదీశారు.

ఇదిలా ఉండగా విద్యుత్ అక్రమాల విషయంలో ఇరుపక్షాలు పరస్పరం చేసుకుంటున్న ఆరోపణలపై ప్రజలకు స్పష్టతనియ్యాల్సిన అవసరం ఉందని బీజేపీ ఎమెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజా సమస్యలను పక్కనపెట్టి వ్యక్తిగత దూషణలకు దిగడం సరికాదని వెంకట రమణారెడ్డి సూచించారు. విద్యుత్‌పై శ్వేతపత్రం విడుదల బాగానే ఉందన్న, సీపీఐ నేత కూనంనేని సాంబశివరావు సింగరేణిలో జరిగిన అవకతవకలను బయటపెట్టాలని డిమాండ్‌చేశారు.

# నేడు రెండో విడత రైతు రుణమాఫీ

- లక్షన్నర రూపాయల లోపు రుణం తీసుకున్నవారికి మాఫీ
- లాంఛనంగా ప్రారంభించనున్న సీఎం రేవంత్‌రెడ్డి

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

నేడు రెండో విడత రైతు రుణమాఫీకి రంగం సిద్ధమైంది. మంగళవారం రెండో విడత రుణమాఫీ నిధులు రైతుల బ్యాంక్ అకౌంట్లలో జమ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అసెంబ్లీ ప్రాంగణం నుంచి సీఎం రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారు. ఆగస్ట్ 15లోగా మొత్తం రుణమాఫీ ప్రక్రియను పూర్తి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. తెలంగాణలో ఈనెల 19న తొలి విడత రైతు రుణమాఫీ ప్రారంభమైన సంగతి తెలిసిందే. లక్ష రూపాయల లోపు రుణాలు తీసుకున్నవారికి లబ్ధి చేకూరుస్తూ ప్రభుత్వం రుణమాఫీ మొదలు పెట్టింది. అయితే చాలామంది అర్హులకు ఆర్థిక సాయం అందలేదు. దీంతో గందరగోళం నెలకొంది. రైతుల నుంచి ఫిర్యాదులు తీసుకుని ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని అధికారులకు నేతలు ఆదేశాలిచ్చారు. ఈలోగా రెండో విడతకు వారు సన్నాహాలు చేయడం విశేషం. లక్షన్నర రూపాయల లోపు రుణం తీసుకున్నవారికి రెండో విడతలో భాగంగా రుణమాఫీ చేస్తారు. రుణమాఫీ విషయంలో ప్రతిపక్ష బీఆర్ఎస్, ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు ఎక్కుపెట్టింది. రైతుబంధు నిధులు వేయకుండా.. వాటిని రుణమాఫీకి మళ్లించారని ఆరోపించారు బీఆర్ఎస్ నేతలు. అయితే ఈ విమర్శలను ప్రభుత్వం పట్టించుకోవడంలేదు. తొలి విడత సందర్భంగా కాంగ్రెస్ నేతలు సంబరాల్లో పాల్గొన్నారు. రెండో విడత రుణమాఫీ ప్రక్రియను కూడా కాంగ్రెస్ నేతలు పెద్దఎత్తున ప్రచారం చేసుకోవాలనుకుంటున్నారు.

# దేశంలో భయానక వాతావరణం

(మొదటి పేజీ తరువాయి)

అవి దేశాన్ని నాశనం చేశాయని ఆరోపించారు. అగ్నివీర్‌లను సైతం కేంద్రం మోసం చేస్తోందని విమర్శించారు. వారి పింఛను కోసం బడ్జెట్‌లో రూపాయి కూడా కేటాయించలేదని దుయ్యబట్టారు."గతంలో నా మాటలతో కొందరు భయపడ్డారు. బీజేపీలో ఒక్క వ్యక్తే ప్రధాని కావాలని అనుకుంటారు. బీజేపీలో ఎవరైనా ప్రధాని కావాలని కలలు కంటే మరుక్షణం నుంచి వారు భయపడాల్సిందే. బీజేపీని చూసి దేశంలో అన్ని వర్గం భయపడుతున్నాయి. దేశంలో యువత, రైతులు, కార్మికులు అందరూ భయపడుతున్నారు. పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలని రైతులు ఆందోళన చేశారు. రైతులకు ఎంఎస్‌పీ ఇస్తామని చట్టం చేయాలి. రైతులకు ఇప్పటివరకు స్పష్టమైన హామీ లభించలేదు. కేంద్రం విధానాలు చూసి రైతులు భయపడుతున్నారు. రైతుసంఘాల నేతలతో మాట్లాడేందుకు కేంద్రం సిద్ధంగా లేదు. కరోనా సమయంలో మధ్యతరగతి ప్రజలంతా ప్రధాని చెప్పినట్లు చేశారు. ఈ బడ్జెట్‌లో మధ్యతరగతి వారిపై అదనపు భారం వేశారు. వారికి ఎలాంటి లబ్ధి కలిగించలేదు. మా హయాంలో నిబంధనలు సడలించి రైతులకు రుణమాఫీ చేశాం." అని రాహుల్? చెప్పారు.

# కేజ్రీవాల్‌పై సీబీఐ తుది చార్జిషీట్

(మొదటి పేజీ తరువాయి)

వరకు ఆప్‌కు అందజేసినట్లు తెలిపింది. ఆ మొత్తాన్ని నిందితులు తిరిగి 'ప్రాఫిట్ మార్జిన్' రూపంలో వెనక్కి తీసుకున్నట్లు ఆరోపించింది. కాగా.. సీబీఐ అధికారులు తుది చార్జిషీట్‌లో ఆప్ ఎమ్మెల్యే దుర్గేశ్‌పాఠక్, పి.శరత్‌చంద్రారెడ్డి, అమిత్ అరోరా, వినోద్ చౌహాన్, ఆశిషమాథుర్‌లను నిందితులుగా పేర్కొంది. ఇదిలా ఉండగా, ఎక్సైజ్ కుంభకోణానికి కేజ్రీవాలే సూత్రధారని సీబీఐ ఢిల్లీ హైకోర్టుకు తెలిపింది. ఆయన పెట్టుకున్న బెయిల్ పిటిషన్‌ను సోమవారం వ్యతిరేకించింది. అయితే, ఎక్సయిజ్ విధానం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయమని, దీనిపై లెఫ్టినెంట్ గవర్నర్‌తో సహా 15 మంది సంతకాలు చేశారని కేజ్రీవాల్ తరపు న్యాయవాది తెలిపారు.

## రేవంత్ అబద్దాలు మాట్లాడుతూ..
# సభను పక్కదారి పట్టిస్తున్నారు

(మొదటి పేజీ తరువాయి)

జై తెలంగాణ అనని వ్యక్తి రేవంత్‌రెడ్డి అన్నారు. కేసీఆర్ పుణ్యం, దయతోనే రేవంత్ పదవులను అనుభవించాడన్నారు. బీఆర్ఎస్ పని ఖతం అంటున్నారని.. ఎన్నటికైనా మళ్లీ బీఆర్ఎస్ వస్తుందన్నారు. 1984 తర్వాత నుంచి ఇప్పటి వరకు కాంగ్రెస్‌కు ఫుల్ మెజారిటీ రాలేదని.. పొత్తులతోనే నెట్టుకొస్తోందని విమర్శించారు. చీమలు పెట్టిన పుట్టలో పాములు వెళ్లినట్టు అసలు కాంగ్రెస్ వాళ్లకు పదవులు లేవంటూ ధ్వజమెత్తారు.

రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడు అయినా, ఇప్పుడు సీఎం అయినా అది కేసీఆర్ పుణ్యమే అని ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ ప్రకటన వెనక్కి పోతే మేము రాజీనామా చేశాం.. రేవంత్ రెడ్డి కనీసం డూప్లికేట్ రాజీనామా కూడా చేయలేదు. "రేవంత్ లాంటి వాళ్ళు రాజీనామా చేయలేదనే ఆనాడు బలిదానాలు జరిగాయి. ఆనాటి అమరుల లేఖలు చూస్తే బలిదానాలకు కారణం ఎవరో తెలుస్తుంది. కేసీఆర్ లాగా రాజీనామాలు చేసిన చరిత్ర తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడైనా ఉందా? కేసీఆర్ దీక్షతోనే తెలంగాణ ప్రకటన వచ్చింది. 14 యేండ్ల తెలంగాణ ఉద్యమంలో రేవంత్ తెలంగాణ కోసం పని చేయలేదు. కేసీఆర్ తెలంగాణ సాధించకపోతే ఈ రేవంత్ చంద్రబాబుతోనే ఉండేవారు. రేవంత్ తెలంగాణ ఉద్యమకారులపై దాడికి రైఫిల్‌తో బయలుదేరారు. అలాంటి రేవంత్ తెలంగాణ ఛాంపియన్‌ను తానే అని చెప్పుకోవడం దయ్యాలు వేదాలు వల్లించడం లాంటిదే. రేవంత్ పీసీసీ అధ్యక్షుడు అయినా ఇపుడు సీఎం అయినా అది తెలంగాణ వచ్చిన ఫలితమే.. కేసీఆర్ పుణ్యమే" అని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

"జైపాల్ రెడ్డి పెద్ద తెలంగాణ వాది తాను చిన్న తెలంగాణ వాది అని రేవంత్ మాట్లాడుతున్నారు. తెలంగాణ ఏర్పాటు కోసం జైపాల్ రెడ్డి ఏ పార్టీనైనా ఒప్పించారా? కేసీఆర్ 36 పార్టీలను ఒప్పించారు. తెలంగాణ వస్తుంది అనే వాతావరణం ఏర్పడ్డాకే రేవంత్ తెలంగాణకు అనుకూలంగా మాట్లాడారు. బీఆర్ఎస్ పని అయిపోయిందని సీఎం రేవంత్ మాట్లాడుతున్నారు. కాంగ్రెస్‌కు గతంలో దేశంలో రాష్ట్రంలో ప్రతిపక్ష హోదా రాలేదు అయినా ఆ పార్టీ పని అయిపోయిందా..? రెండు సార్లు కాంగ్రెస్ పార్టీని మేమే ఓడించాం.. కాంగ్రెస్ పని అయిపోయిందా..? ఎంపీ ఎన్నికల్లో గతంలో కాంగ్రెస్ పార్టీ 18 రాష్ట్రాల్లో ఖాతా తెరవలేదు..కాంగ్రెస్ పని అయిపోయిందా..? ఇండియా కూటమి 28 పార్టీలతో ఏర్పడ్డది. కాంగ్రెస్ అందులో గెలిచిన సీట్లు 99. తమకు కూడా మంచి రోజులు వస్తాయని, మళ్లీ అధికారం చేపడుతాం" అని హరీశ్‌రావు ధీమా వ్యక్తం చేశారు.

# వెనిజులా అధ్యక్షుడిగా మదురో విజయం

(మొదటి పేజీ తరువాయి)

సంబరాలు జరుపుకున్నారు. మదురో డెబ్బయ్యో జన్మదినం కూడా ఇదే రోజు కావడంతో వారు మిఠాయిలు పంచుకుంటూ కేరింతలు కొట్టారు. బొలివేరియన్ విప్లవం వర్ధిల్లాలంటూ నినదిం చారు. లాటిన్ అమెరికా, కరీబియన్ దేశాల నేతలు మదు రోను అభినందించాయి. ఇది వెనిజులా ప్రజల విజయమని క్యూబా అధ్యక్షుడు డియాజ్ కానెల్ అభివర్ణించారు. బొలీవియా, హెూండురాస్ తదితర దేశాల నేతలు ఇదొక చారిత్రాత్మక విజయమని పేర్కొన్నారు.

మూడవ సారి అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం మదురో మాట్లాడుతూ, దేశంలో శాంతి, సుస్థిరత, దేశ సార్వభౌమత్వ పరిరక్షణను వెనిజులా ప్రజలు కోరుకుంటున్నారనడానికి ఈ విజయం ఒక తార్కాణమని అన్నారు.

# పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్య

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

పొలంలోనే పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లాలో చోటుచేసుకుంది. ఆదివారం పురుగుల మందు తాగగా, చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి సోమవారం మృతిచెందాడు.

కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రాజన్నసిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామానికి చెందిన రైతు తాళ్లపల్లి సత్తయ్య (40) తనకున్న ఎకరంతో పాటు మరికొంత భూమి చేసుకుంటూ కుటుంబాన్ని వెల్లదీస్తున్నాడు. అయితే, పంట దిగుబడి రాక తీవ్ర నష్టం వాటిల్లింది.అయితే అప్పులు మరిన్ని పెరగడంతో తీర్చే మార్గం లేక మనస్తాపం చెందాడు. ఆదివారం పనికి వెళ్లి వస్తా నని చెప్పి తన వ్యవసాయ క్షేత్రానికి వెళ్లి పురుగుల మందు తాగాడు. తర్వాత ఈ విషయాన్ని ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులకు తెలుపగా హుటహుటిన చికిత్స కోసం సిరిసిల్ల ఏరియా దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించడంతో సోమవారం మృతిచెందాడు. మృతుడికి భార్య సరిత, కూతుళ్ల రిషిత, హర్షిత ఉన్నారు. మృతుడి భార్య సరిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అంజనేయులు తెలిపారు. కాగా, సత్తయ్యకు కొడుకులు లేకపోవడంతో ఆమె పెద్ద కూతురు రిషిత తండ్రికి తలకొరివి పెట్టింది.

# లోక్ సభలో బీజేపీ విప్ గా కొండా విశ్వేశ్వర్ రెడ్డి



**బలగం టీవి, న్యూఢిల్లీ బ్యూరో**

చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డికి బీజేపీ పార్టీ అధిష్టానం కీలక బాధ్యతలు అప్పగించింది. లోక్‌సభలో బీజేపీ విప్‌గా కొండా విశ్వేశ్వర్‌రెడ్డి నియమితుల య్యారు. ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డితో పాటు మరో 15 మందిని విప్‌లుగా నియమించారు. ఈ మేరకు బీజేపీ పార్లమెంటరీ పార్టీ కార్యాలయం నుంచి ఓ ప్రకటన విడుదలైంది.

# శ్రీశైలం ప్రాజెక్టు గేట్ల ఎత్తివేత



**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

భారీ వర్షాలతో శ్రీశైలం పాజెక్టుకు వరద పోటెత్తుతోంది. శ్రీశైలానికి వరద ప్రవాహం పెరగడంతో, అధికారులు మూడు గేట్లను 10 అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. వరద ప్రవాహం భారీగా వస్తుండటంతో శ్రీశైలం ప్రాజెక్టు మూడు గేట్లను ఎత్తిన అధికారులు, ఒక్కో గేటు నుంచి దాదాపు 27 వేల క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు.శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 879.90 అడుగులుగా ఉంది. శ్రీశైలం పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 182.60 టీఎంసీలుగా నీటి నిల్వ ఉంది. 6, 7, 8 గేట్లను ఎత్తడం ద్వారా మొత్తంగా 63,138 క్యూసెక్కుల నీటిని నాగార్జున సాగర్‌కు విడుదల చేశారు. కర్నూలు చీఫ్ ఇంజినీర్ కబీర్ బాషా శ్రీశైలం గేట్లు ఎత్తి, నీటిని విడుదల చేశారు.

మరోవైపు శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. జూరాల, సుంకేశుల నుంచి 4,67,210 క్యూసెక్కుల వరద వస్తోంది. కుడి, ఎడమ జలవిద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి కొనసాగిస్తున్నారు. నాగార్జునసాగర్‌కు 63,138 క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది.

ఇక నాగార్జున సాగర్ జలాశయానికి నీటి ప్రవాహం కొనసాగుతుంది. ఎగువన కురుస్తున్న వర్షాలతో నాలుగు రోజుల నుంచి వరద పోటెత్తుతోంది. నాగార్జున సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం- 590.00 అడుగులు కాగా, ప్రస్తుతం 512 అడుగులకు చేరింది. దీంతో ప్రాజెక్టు కనిష్ట స్థాయి నీటిమట్టం 510 అడుగులు దాటింది. శ్రీశైలం కుడి, ఎడమ విద్యుదుత్పాదక కేంద్రాల ద్వారా 55 వేల 605 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతుండడంతో సాగర్ నీటిమట్టం క్రమంగా పెరిగింది. దీనికి తోడు ఇవాళ శ్రీశైలం రేడియల్ క్రస్ట్ గేట్లు ఎత్తడంతో నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది.

# జీఎస్టీలో భారీ కుంభకోణం కేసు... సీఐడీకి బదిలీ



**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

తెలంగాణ వాణిజ్యపన్నుల శాఖ విభాగంలో జరిగిన రూ. 1400 కోట్ల కుంభకోణం కేసును సీఐడీకి బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రత్యేక సాఫ్ట్‌వేర్ రూపొందించి ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగించే విధంగా వాణిజ్యపన్నుల శాఖ ఉన్నతాధికారులు ఐఐటీ హైదరాబాద్ ప్రొఫె.సర్, ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ కలసి జీఎస్టీ పన్ను ఎగవేతదారులకు సహకరించినట్టు వాణిజ్యశాఖ అధికారులు అంతర్గత ఆడిటింగ్‌లో గుర్తించారు.

11 ప్రైవేటు సంస్థల వల్ల రూ. 400 కోట్లు, తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ రూ. 1000 కోట్ల మేర పన్ను ఎగవేతతో నష్టం వాటిల్లినట్టు నిర్ధారిం చారు. దీనిపై నగర సీసీఎస్‌లో ఫిర్యాదు చేయటంతో సోమేశ్ కుమార్‌తో సహా ఐదుగురిపై కేసు నమోదు చేశారు. 72 కంపెనీలకు ప్రయోజనం చేకూరేలా సోమేశ్ కుమార్ వ్యవహరించినట్టు అభియోగాలు నమోదయ్యాయి.

సంచలనం రేకెత్తించిన కేసుతో ఏపీ, ఢిల్లీ, గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటక తదితర రాష్ట్రాల్లోని కంపెనీలతో సంబంధాలున్నట్టు ప్రాథమిక దర్యా ప్తులో నిర్ధారణకు వచ్చారు. కేసు తీవ్రత దృష్ట్యా సీసీ ఎస్ నుంచి సీఐడీకి బదిలీ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కాగా ఈ స్కాంకు సంబంధించి కమర్షియల్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ జాయింట్ కమిషనర్ రవి కానూరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు హైదరాబాద్ సీసీఎస్ పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే.కమర్షియల్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ సాంకేతికతను అందించే సర్వీస్ ప్రొవైడర్‌గా ఐఐటీ హైదరాబాద్ వ్యవహరించింది. రాష్ట్రంలో పన్ను చెల్లింపుదారులు నమోదు చేసే ఐటీ రిటర్న్‌ల్లో అక్రమాలను గుర్తించడంతోపాటు డేటాను విశ్లేషించడం సర్వీస్ ప్రొవైడర్ చేయాల్సిన పని. పన్నుచెల్లింపుదారుల్లో ఎవరైనా అక్రమాలకు పాల్పడితే సర్వీస్ ప్రొవైడర్ రూపొందించిన 'స్క్రూటినీ మాడ్యూల్' ఐడెంటిఫై చేయాల్సి ఉంటుంది. కానీ బిగ్‌లీప్ టెక్నాలజీస్ అక్రమాలకు పాల్పడినా ఈ మాడ్యూల్ కనిపెట్టలేదు.

వాణిజ్యపన్నుల శాఖకు సంబంధించి తామెలాంటి సాఫ్ట్‌వేర్‌ను డెవలప్ చేయలేదని ప్లియాంటో టెక్నాలజీస్ సంస్థ వివరణ ఇచ్చింది. ఈనేపథ్యంలో తమ శాఖకు, ఐఐటీ హైదరాబాద్‌కు జరిగిన ఒప్పందం గురించి మరింత లోతుగా వివరాలు రాబట్టేందుకు జనవరి 25న స్టేట్ ఆడిట్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్‌కు కమర్షియల్ ట్యాక్స్? డిపార్ట్‌మెంట్ ఉన్నతాధికారులు లేఖ రాశారు. పలు లోపాలున్నట్లు ఆడిట్ డిపార్ట్‌మెంట్ రిపోర్ట్? ఇచ్చింది. డేటా అంతా ఐఐటీ హైదరాబాద్ నియం త్రణలోనే ఉన్నట్లు, డేటాలో అవసరమైనప్పుడు మార్పులు చేసేందుకు అవకాశముందని పేర్కొంది. ఈ విధంగా వాణిజ్య పన్నుల శాఖ అంతర్గత విచారణలో తీగ లాగితే డొంక కదిలింది.

# శాంతించిన గోదారమ్మ




**బలగం టీవి, భద్రాచలం**

భద్రాచలం వద్ద గోదారమ్మ శాంతించింది. శనివారం రాత్రి వరద ఉద్ధృతి 53 అడుగులకు చేరడంతో మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఆదివారం ఉదయం 7 గంటలకు 52.8 అడుగులకు తగ్గడంతో మూడో ప్రమాద హెచ్చరిక ఉపసంహరించారు. సోమవారం రాత్రి 9 గంటలకు 47.8 అడుగులకు తగ్గడంతో రెండో ప్రమాద హెచ్చరిక విరమించారు. ప్రస్తుతం 43.8 అడుగుల వద్ద గోదావరి ప్రవాహం కొనసాగుతోంది. ఇప్పుడు 43 అడుగుల కంటే తగ్గితే మొదటి ప్రమాద హెచ్చరికను కూడా తొలగిస్తారు. గోదావరి వరద తగ్గుముఖం పట్టడంతో లోతట్టు ప్రాంతాలు వరద ముంపులోనే ఉన్నాయి. భద్రాచలం పట్టణంలోని కొత్త కాలనీ, ఏఎంసీ కాలనీల్లో వరదనీరు చేరింది. ఈ రెండు కాలనీలలో బాధితులు స్థానిక కుర్రాజుల గుట్టలోని కొండరావు కేంద్రంలో తలదాచుకుంటున్నారు. భద్రాచలం నుంచి చింతూరు వెళ్లే ప్రధాన రహదారిలో స్థానిక శిశు మందిరం వద్ద రోడ్డుకు అడ్డుగా కట్ట ఏర్పాటు చేశారు. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. భద్రాచలంలో గోదావరి ఘాట్ల వద్ద ఉద్ధృతి ఎక్కువగా ఉండటంతో భక్తులను స్నానాలకు అనుమతించడం లేదు.భద్రాచలం నుంచి దుమ్ముగూడెం చర్ల మండలాలకు ఆదివారం నుంచి రాకపోకలు కొనసాగగా, భద్రాచలం నుంచి విలీన మండలాలు కూనవరం, వీఆర్? పురం, చర్లలకు నేటి నుంచి రాకపోకలు ప్రారంభమయ్యాయి. గోదావరి వరద తగ్గడంతో గోదావరి దిగువన కూనవరం మండలంలోని శబరి వంతెన వద్ద ఒక వ్యక్తి మృతదేహం లభ్యమైంది. ఈ మృతదేహం ఒడిశా-ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి కొట్టుకుని రావచ్చని అధికారులు భావిస్తున్నారు.

# ప్రతిపక్ష ఎంపీలకు బెదిరింపులు... చర్యలు తీసుకోవాలి

**బలగం టీవి, న్యూఢిల్లీ బ్యూరో**

పార్లమెంట్ సాక్షిగా ప్రతిపక్ష ఎంపీలపై బెదిరింపులకు పాల్పడ్డ మంత్రులపై చర్యలు తీసుకోవాలని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు సభలో కాంగ్రెస్ ఉప నాయకులు గౌరవ్ గొగోయ్ జ్ఞప్తి చేశారు. ఈ మేరకు స్పీకర్‌కు లేఖ రాసారు. అలాగే, రోజు రోజుకు లోక్‌సభలో పార్లమెంటరీ ప్రవర్తనా ప్రమాణాలు దిగజారుతు న్నాయని లేఖలో ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం జరుగుతున్న వర్షాకాల సమావేశాల్లో అనేక ఉదాహరణలు చోటు చేసుకున్నాయని తెలిపారు. ప్రతిపక్ష పార్టీల ఎంపీలపై తరచుగా ప్రభుత్వ మంత్రులే అన్‌పార్లమెంటరీ, అభ్యంతరకర, బెదిరింపు వ్యాఖ్యలు చేస్తున్నారని చెప్పారు. ఇలాంటి మంత్రులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నెల 26న భూపిందర్ సింగ్ హూడాపై కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ బెదిరింపు పదజాలాన్ని ఉపయోగించారని, ఈ నెల 25న సోనియా గాంధీని ఉద్దేశించి మంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టు అన్‌పార్లమెంటరీ భాషను ఉపయోగించారని గుర్తు చేశారు.



అదేవిధంగా ఈ నెల 25న 'మతపరమైన భాష'ను ఉపయోగిస్తూ బీజేపీ ఎంపీ నిషికాంద్ దూబె ప్రసంగం చేశారని తెలిపారు.

ఈ సంఘటనలు జరిగినప్పుడు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి సభలో ఉన్నప్పటికీ తన సహచరులను అదుపు చేయలేకపోవడం గమనించి నిరాశకు గురయ్యాయని లేఖలో గొగోరు పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వం విధానాలను, సమావేశాలను, నిబంధనలను పట్టించుకోకపోవడంపై స్థిరంగా ఉందని విమర్శించారు.

'సభలో ప్రతీ సభ్యునికి వారివారి నియోజకవర్గాల వాణికి ప్రాతినిధ్యం వహించే విషయంలో సమాన బాధ్యత ఉంది. అభిప్రాయ భేదాలు అగౌరవానికి దారితీయకూడదు' అని తెలిపారు. 'సభకు సంరక్షకునిగా ప్రవర్తనా నియమావళిని మీరు సమర్థిస్తారని, ఏ సభ్యుడు కూడా పార్లమెంటు నిబంధనలను ఉల్లంఘించేలా అనుమతించరని నేను ఆశిస్తున్నాను. ఈ విషయంలో మీరు వెంటనే జోక్యం చేసుకోవాలని నేను కోరుతున్నాను, ఈ దుర్భరమైన ప్రకటనలు చేస్తున్న పార్లమెంటు సభ్యులపై మీరు వెంటనే చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాను' అని తెలిపారు.

# భారత్‌లో ఆసియా కప్‌-2025




• **టీ20 ఫార్మాట్‌లో టోర్నీ**

**బలగం టీవీ, ప్యారీస్**

2025 పురుషుల ఆసియా కప్‌కు భారత్ ఆతిథ్యమియ్యనుంది. టీ20 ఫార్మాట్‌లో ఈ టోర్నీ జరుగనున్నది. అయితే, 2027లో బంగ్లాదేశ్‌లో నిర్వహించనున్న ఆసియా కప్ 50 ఓవర్ల ఫార్మాట్ జరుగనుంది. 2023లో ఆసియా కప్‌ను హైబ్రిడ్ విధానంలో నిర్వహించిన విషయం తెలిసిందే. వన్డే ఫార్మాట్‌లో నిర్వహించగా.. పాక్‌కు ఆతిథ్య హక్కులు లభించగా.. టీమిండియా మ్యాచులన్నీ శ్రీలంక వేదికగా జరిగాయి. రోహిత్ శర్మ కెప్టెన్సీలో, కొలంబోలోని ఆర్ ప్రేమదాస స్టేడియంలో జరిగిన ఫైనల్‌లో శ్రీలంకను 10 వికెట్ల తేడాతో ఓడించిన భారత్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఆసియా క్రికెట్ కౌన్సిల్ జారీ చేసిన స్పాన్సర్‌షిప్ హక్కుల కోసం నిర్వహించిన బిడ్డింగ్‌లో భారత్ ఆతిథ్య హక్కులను దక్కించుకున్నది. మొత్తం 13 మ్యాచులు జరుగనుండగా.. భారత్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్‌తో పాటు మరో జట్టును క్వాలిఫైయింగ్ ఈవెంట్ ద్వారా ఎంపిక చేశారు.

ఇంకా మ్యాచులు జరిగే తేదీలను ఖరారు చేయనప్పటికీ.. భారత్‌లో వర్షాకాలం ముగిసిన అనంతరం సెప్టెంబర్‌లో నిర్వహించవచ్చని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ ఫ్యూచర్ టూర్స్ ప్రోగ్రాం 2023-27 ప్రకారం.. భారతదేశం వచ్చే ఏడాది జనవరి-ఫిబ్రవరిలో ఇంగ్లాండ్‌తో పరిమిత ఓవర్ల సిరీస్‌లో తలపడనున్నది. ఆ తర్వాత ఫిబ్రవరి-మార్చిలో ఛాంపియన్స్ ట్రోఫీలో పాల్గొంటుంది. ఆ తర్వాత ఐపీఎల్ ఉంటుంది. అనంతరం వన్డేలు, టీ20 సిరీస్ కోసం బంగ్లాదేశ్‌కు వెళ్లేముందు జూన్ నుంచి ఆగస్టు వరకు ఇంగ్లాండ్‌లో పర్యటించనున్నది. బంగ్లాదేశ్ సిరీస్ అనంతరం అక్టోబర్‌లో వెస్టిండీస్‌తో జరిగే రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌కు ముందు ఆసియా కప్ నిర్వహించాలని భావిస్తున్నారు. అయితే, వేదికలపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని బీసీసీఐ వర్గాలు స్పష్టం చేశాయి. 2026లో పురుషుల ఆసియా కప్ టోర్నీ ఉండదు. మహిళల ఆసియా కప్ ఆ సంవత్సరం టీ20 ఫార్మాట్‌లో నిర్వహించనున్నారు.

# మరో పతకానికి మనూ భాకర్ గురి



**బలగం టీవీ, ప్యారీస్**

ఒలింపిక్స్ షూటింగ్‌లో కాంస్య పతకాన్ని గెలిచిన తొలి భారతీయ మహిళగా ఆదివారం రికార్డు సృష్టించిన మనూ భాకర్ ఖాతాలో మరో పతకం దిశగా దూసుకెళ్తోంది. 10 మీటర్ల పిస్తోల్ మిక్స్‌డ్ ఈవెంట్‌లో.. బ్రాంజ్ మెడల్ మ్యాచ్‌కు మనూ అర్హత సాధించింది. మనూ భాకర్, సరబ్‌జోత్ సింగ్ జోడి క్వాలిఫికేషన్ రౌండ్‌లో మూడవ స్థానంలో నిలిచింది. మంగళవారం మెడల్ మ్యాచ్ జరుగుతుంది. ఇక వుమెన్స్ 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఫైనల్ ఈవెంట్‌లో రమితా జిందాల్ ఏడవ స్థానంలో నిలిచింది. ఆమె 145.3 పాయింట్లు స్కోర్ చేసింది.

# షట్లర్ లక్ష్య సేన్‌కు వింత అనుభవం




**బలగం టీవీ, ప్యారీస్**

భారత షట్లర్ లక్ష్య సేన్‌కు పారిస్ ఒలింపిక్స్ 2024 లో వింత అనుభవం ఎదురైంది ప్రత్యర్థిపై సునాయాసంగా గెలిచిన లక్ష్య సేన్, ఆ విజయాన్ని మాత్రం తన ఖాతాలో వేసుకోలేకపోయాడు. పారిస్ ఒలింపిక్స్ పురుషుల బ్యాడ్మింటన్ సింగిల్స్ గ్రూప్ దశలో రెండు సెట్లలోనే లక్ష్య సేన్ విజయం సాధించాడు. అయితే మ్యాచ్ అనంతరం ప్రత్యర్థి ఆటగాడు గాయపడడంతో లక్ష్య సేన్‌కు నిరాశ ఎదురైంది. ఆ ఫలితం డిలీట్ అయింది. అయితే సోమవారం జరిగిన మ్యాచ్‌లో అతను గెలుపొందాడు.

పూర్తి వివరాల్లోకెళ్తే.. గత శనివారం లక్ష్య సేన్ తన తొలి మ్యాచ్‌లో గ్వాటెమాలా ఆటగాడు కెవిన్ కార్డన్‌తో తలపడ్డాడు. వరుస సెట్లలో 21-8, 22-20తో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించి విజయం సాధించాడు. అయితే ఈ మ్యాచ్ అనంతరం ఎడమ చేయి గాయం కారణంగా కెవిన్ ఒలింపిక్స్ నుంచి వైదొలిగాడు. ప్రపంచ బ్యాడ్మింటన్ ఫెడరేషన్ జనరల్ కాంపిటీషన్ నిబంధనల ప్రకారం.. గ్రూప్ దశలో ఎవరైనా ఆటగాడు గాయం కారణంగా వైదొలిగితే అప్పటివరకు అతడు ఆడిన మ్యాచ్‌లు, ఆ తర్వాత ఆడాల్సిన మ్యాచ్‌లను రద్దు చేసేస్తారు. వాటి ఫలితాలను రికార్డుల నుంచి తొలగిస్తారు.

కెవిన్ వైదొలగడంతో బ్యాడ్మింటన్ పురుషుల సింగిల్స్ గ్రూప్ ఎల్‌లో ముగ్గురు ఆటగాళ్లే మిగిలారు. లక్ష్య సోమవారం తన తర్వాతి మ్యాచ్‌లో బెల్జియం ఆటగాడు జులియన్ కరాగీపై గెలుపొందాడు. తలపడతాడు. బుధవారం జరిగే మ్యాచ్‌లో ఇండోనేసియా ఆటగాడు జోనాథన్ క్రిస్టీతో ఆడతాడు. ఈ గ్రూప్‌లో టాప్ స్థానంలో నిలిచిన ఆటగాడు తర్వాతి దశకు చేరుకుంటాడు.

# రోహన్ బోపన్న రిటైర్‌మెంట్



**బలగం టీవీ, ప్యారీస్**

భారత టెన్నిస్ దిగ్గజం 44ఏళ్ల రోహన్ బోపన్న అంతర్జాతీయ కెరీర్‌కు వీడ్కోలు పలికాడు. పారిస్ ఒలింపిక్స్‌లో ఆదివారం నాటి మ్యాచ్ భారత్ తరఫున తనకు చివరిది అని బోపన్న పేర్కొన్నాడు. ఈ ఈవెంట్లో బోపన్న-బాలాజీ జోడీ ఫ్రెంచ్ ద్వయంపై పోరాడి ఓడింది. కాగా, ఇంటర్నేషనల్ కెరీర్ నుంచి తప్పుకున్న బోపన్న డొమెస్టిక్ మ్యాచ్‌లు ఆడనున్నట్లు తెలిపాడు.

పారిస్ ఒలింపిక్స్ లో పురుషుల డబుల్స్ అండర్ లైట్స్‌లో రోహన్ బోపన్న-ఎన్ శ్రీరామ్ బాలాజీ జోడీ ఫ్రెంచ్ ద్వయం ఎడ్వర్డ్ రోజర్-వాసెలిన్-గేల్ మోన్‌ఫిల్స్ చేతిలో ఓడిపోయారు. తొలి రౌండ్ లోనే ఈ జోడీ ఒలింపిక్స్ నుంచి ఔట్ అయింది.మ్యాచ్ అనంతరం "ఇది ఖచ్చితంగా భారత్ తరఫున నా చివరి ఈవెంట్‌గా నిలిచిపోతుంది. నేను ఎక్కడ ఉన్నానో నాకు పూర్తిగా అర్థమైంది. ఇప్పుడు నేను టెన్నిస్ సర్క్యూట్‌ను ఆస్వాదించబోతున్నాను" అని బోపన్న చెప్పాడు.

# అదిరిందయ్యా రాజాసాబ్





**బలగం టీవీ, హైదరాబాద్**

ఇటీవల కల్కి సినిమాతో బాక్సాఫీస్ వద్ద మరోసారి 1000 కోట్ల భారీ హిట్ అందుకున్న ప్యాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ఇప్పుడు మారుతీ దర్శకత్వంలో రాజాసాబ్ రాబోతున్నాడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన గ్లింప్స్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఈ గ్లింప్స్‌లో ప్రభాస్ చాలా కొత్తగా కనిపిస్తున్నాడు. ఈ గ్లింప్స్‌తో రాజసాబ్ మూవీని 2025 ఏప్రిల్ 10 విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఇక ఈ సినిమాలో నిధి అగర్వాల్, రిధి కుమార్, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. రొమాంటిక్ హారర్ కామెడీ జానర్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమా.. తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో పాన్ ఇండియా వైడ్ గా విడుదల కానుంది.

ఇక గ్లింప్స్‌లో ప్రభాస్ సూపర్ స్టైలిష్‌గా చేతిలో పూలబొకే పట్టుకొని అద్దంలో తనను తాను చూసుకుంటూ.. పూలు చల్లుతున్న విజువల్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. గ్లోబల్ స్టార్ ప్రభాస్‌ను చాలా రోజుల తర్వాత సూపర్ కూల్ అండ్ స్టైలిష్ అవతార్‌లో చూసి సంబరాలు చేసుకుంటున్నారు అభిమానులు, మూవీ లవర్స్.మేకర్స్ ఇప్పటికే లాంఛ్ చేసిన రాజాసాబ్ టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ మూవీలో బాలీవుడ్ స్టార్ యాక్టర్ సంజయ్ దత్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ చిత్రాన్ని టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిబొట్ల సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

# గుడ్ న్యూస్... తక్కువ ధరకే 'బడ్డీ' టికెట్



**బలగం టీవీ, హైదరాబాద్**

అల్లు శిరీష్ ప్రస్తుతం సామ్ ఆంటోన్ దర్శకత్వం వహిస్తున్న బడ్డీ సినిమాలో నటిస్తున్నాడు. స్టూడియో గ్రీన్ బ్యానర్‌పై నిర్మిస్తున్న బడ్డీ ఆగస్టు 2న థియేటర్లలో సందడి చేయనుంది. తాజాగా మేకర్స్ మూవీ లవర్స్ కోసం ఆసక్తికర వార్తను అందించారు. బడ్డీ చిత్రాన్ని సింగిల్ స్క్రీన్ థియేటర్లలో రూ.99, మల్టీప్లెక్స్ థియేటర్లలో రూ.125 కే వీక్షించే అవకాశం కల్పిస్తున్నట్టు ప్రకటించారు. ఉత్తమమైన ధరకు ఉత్తమ వినోదం అంటూ మేకర్స్ తీసుకున్న తాజా నిర్ణయం సినిమాకు కలిసొచ్చే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని అభిప్రాయపడుతున్నారు సినీ జనాలు.

రౌడీ గ్యాంగ్ టెడ్డీని చంపేందుకు ప్రయత్నించే నేపథ్యంలో సినిమా ఉండబోతున్నట్టు గ్లింప్స్ హింట్ ఇచ్చేస్తుంది. ఆర్య నటించిన టెడ్డీకి రీమేక్‌గా వస్తున్న బడ్డీలో అజ్మల్ అమీర్, ప్రిషా రాజేశ్ సింగ్, ముఖేశ్ కుమార్, మహ్మద్ అలీ, ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. బడ్డీకి హిప్ హాప్ తమిజా సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రాన్ని కేఈ జ్ఞానవేళ్ రాజా సమర్పణలో ఆధన జ్ఞానవేళ్ రాజాతో కలిసి నిర్మిస్తున్నారు.